## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 13 బుధవారం, ఏప్రిల్ 17, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## గల్ఫ్ సహా విదేశాలకు వెళ్లే కార్మికులకు సీఎం రేవంత్ శుభవార్త

### విదేశాలకు వెళ్లే వారి కోసం కొత్త విధానం :రేవంత్ రెడ్డి

### ఓవర్సీస్ కార్మికుల కోసం ఇతర దేశాలు, రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి

ఉపాధి కోసం గల్ఫ్ దేశాలతో పాటు విదేశాలకు వెళ్తున్న తెలంగాణ కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తీసుకు రాబోతుందని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ గల్ఫ్ అండ్ ఓవర్సీస్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ఇందులో ఓ ఐఏఎస్ అధికారితో పాటు సిబ్బందిని నియమిస్తామన్నారు. సెప్టెంబర్ 17వ తేదీలోగా ఈ వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాటయ్యే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. తెలంగాణలో పదిహేను లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నట్లు చెప్పారు. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం ఉందని, ఈ విషయంలో ఇతర దేశాలు, రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే రూ.5 లక్షలు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించినట్లు చెప్పారు. రైతుబీమా మాదిరి రాబోయే రోజుల్లో గల్ఫ్ కార్మికుల బీమాను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామన్నారు. విదేశాల్లో తెలంగాణ బిడ్డలు ఇబ్బందుల్లో ఉంటే సంప్రదించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. విదేశాలకు వెళ్లిన వారి సంక్షేమంతో పాటు ఇక్కడి వారి తల్లిదండ్రుల ఆరోగ్యం కోసమూ తమ ప్రభుత్వం ఆలోచన చేయనుందన్నారు.

## కాంగ్రెస్‌కు 2 సీట్లు కూడా రావు: కేసీఆర్



సంగారెడ్డి : రాజకీయాల్లో అప్పుడప్పుడు కొంత మంది లిల్లిపుట్ గాళ్లకు అధికారం వస్తుందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే లిల్లిపుట్ గాళ్లకు సురుకు పెట్టినట్లతవుతుందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో 2 సీట్లు కూడా రావని సర్వేలు చెబుతున్నాయన్నారు. సంగారెడ్డిలో మంగళవారం(ఏప్రిల్ 16) జరిగిన మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. 'ముఖ్యమంత్రి నిన్న నారాయణపేట సభలో వణుకుతున్నాడు. కాంగ్రెస్ పనైపోయింది. ఆ పార్టీపై ప్రజాగ్రహం ప్రారంభమైంది. సీఎం భయం చూస్తే ఏడాది కూడా ఉండేటట్టు లేదు. ముఖ్యమంత్రి ఉంటడా వేరే పార్టీలకు జంపైతడా తెల్వదు. ఇక్కడేమో కాంగ్రెస్‌కు ఓటేయమంటాడు. ఢిల్లీకి పోయి బీజేపీకి ఓటేయమంటాడు. నేను రాజకీయంగా ఎంతో ఎత్తు ఎదిగేలా.. నన్ను పెంచింది మెతుకు సీమ. మీరిచ్చిన బలంతోనే ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చుకున్నాం. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలను గెలిపిచ్చిన మెతుకుసీమ గడ్డ రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేను. కొంత మంది బీఆంఎస్‌కు పార్లమెంట్ సీట్లు ఎందుకని అడ్డం పొడుగు మాట్లాడుతున్నారు. ఇప్పుడే కావాలి ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కు. బీఆర్ఎస్ బిడ్డలు పార్లమెంట్‌లో ఉంటేనే మన హక్కులు నెరవేర్తాయి. రాజకీయాల్లో అప్పుడప్పుడు గమ్మత్తు ఉంటుంది. గుడ్డి లక్ష్మి వచ్చినట్లు కొంత మంది లిల్లిపుట్ గాళ్లకు కూడా అధికారం వస్తుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని కట్టుకుని ఆవిష్కరించుకున్నాం. విగ్రహం పెట్టుకున్న తర్వాత జరిగిన తొలి జయంతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది. పూలమాల పెట్టలే.. ఏర్పాట్లు చేయలే.. సందర్శకులు వెళ్లకుండా గేట్లు బంద్ చేశారు. ఇది కండకావరమా.. అజ్ఞానమా.. మరి సెక్రటేరియట్‌లో ఎందుకు కూర్చుకుంటున్నారు. దానికి కూడా అంబేద్కర్ అని పేరు పెట్టాం కదా.. యాదాద్రి గుడికి ఎందుకు వెళుతున్నారు..ఎమ్మెల్యే క్వార్టర్లలో ఎందుకు ఉంటున్నారు. అవన్నీ మేమే కట్టాం. ఇదే లిల్లీపుట్ గాళ్ల పార్టీ సింగూరు నుంచి ఒక్క చుక్క నీరు కూడా మెదక్‌కు ఇవ్వలే. మనం సంగమేశ్వర, బసమేశ్వర లిఫ్ట్‌లు పెట్టుకున్నం. వాటిని ఈ ప్రభుత్వం పట్టించుకుంట లేదు. దళితబంధు బంద్ పెడితే నోరు మూస్కొని పడుందామా.. అంబేద్కర్‌ను అవమానిస్తే చూస్తూ ఊరుకుందామా. వీళ్లకు సురుకు పెట్టాలె. ఈ ప్రభుత్వం మెడలు వంచి హామీలు నెరవేర్చాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో సురుకు పెట్టాల్సిందే. ఉద్యోగులకు ఎన్నో ఇచ్చాం గుర్తులేదా.. ఆలోచించండి లేదంటే బీఆర్ఎస్‌కు ఏం కాదు.. మీరే నష్టపోతరు. కరెంటు ఉండాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలి.




## రొయ్యకు మీసం.. బాబుకు మోసం పుట్టుకతోనే వచ్చాయ్

### భీమవరం మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్

ఏలూరు: "జగన్ ఎప్పుడూ ఒంటరి కాదు.. అందరికీ మంచి చేసిన జగన్‌కు ప్రతి ఇంటా మద్దతు ఉంది. ఏ ఇంట్లో చూసినా తోడుగా పేదల సైన్యం ఉంది. జగనే మళ్లీ రావాలని కోట్ల హృదయాలు ఆశీర్వదిస్తున్నాయి. ఒక్క జగన్ మీద చంద్రబాబు 10 మంది సేనానులను తోడు తెచ్చుకుని బాణాలు గురి పెడుతున్నారు. అవి తగిలేది జగన్‌కా? లేక పేదలకా?" అనేది ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. 16వ రోజు బస్సు యాత్ర సందర్భంగా మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో మేమంతా సిద్ధం బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు.

**బాబు గురించి చరిత్ర చెబుతున్న నిజం..**

భీమవరంలో జన సముద్రం కనిపిస్తోంది. శబరి, ఇంద్రావతి కలసి ఉప్పొంగిన గోదావరిని తలపిస్తోంది. మంచి చేసి మనం, జెండాలు జతకట్టి వాళ్లు తలపడుతున్న ఈ ఎన్నికల యుద్ధంలో ఆ పేదల వ్యతిరేకులను ఓడించి జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా? సంక్షేమ రాజ్యాన్ని అబద్ధాలు, కుట్రలతో ధ్వంసం చేసేందుకు చంద్రబాబు కూటమి ప్రయత్నిస్తోంది. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కావు. మీ ఐదేళ్ల భవిష్యత్తు, అక్కచెల్లెమ్మల సాధికారత, పిల్లల చదువులు, అవ్వాతాతల సంక్షేమం, రైతన్నలకు అందుతున్న భరోసా, పేదలకు సామాజిక న్యాయం కొనసాగుతూ మరో రెండు అడుగులు ముందుకు వేయాలా? లేక మోసపోయి మళ్లీ నష్టపోవాలా? అనేది నిర్ణయించే ఎన్నికలు ఇవి. అందుకే మళ్లీ మళ్లీ చెబుతున్నా.. ఇవి మన తలరాతలను మార్చే ఎన్నికలు. ఇవి కేవలం చంద్రబాబు జగన్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. పేదలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని గుర్తు పెట్టుకోండి. మీ ప్రతి ఓటు వచ్చే ఐదేళ్లు ఏ దారిలో నడవాలో నిర్ణయిస్తుంది కాబట్టి మీ కుటుంబమంతా కూర్చుని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా. జగన్‌కు ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుంది. అదే చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ అంతటితో ముగిసిపోతాయి. ఇది చరిత్ర చెబుతున్న వాస్తవం. ఆయన సాధ్యం కాని అలవిమాలిన హామీలతో వస్తున్నారనేది నిజం.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరు: ఉపముఖ్యమంత్రి భట్టి

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది కూడా ఉండేట్లు లేదన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆయన ఎన్టీవీ క్వశ్చన్ అవర్‌లో పాల్గొని, పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదన్న బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యపై స్పందిస్తూ... తమ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరన్నారు. బీఆర్ఎస్ అంతరించిపోతున్న పార్టీ అని... ఉనికి కోసమే ఆ పార్టీ ప్రజా ఆశీర్వాద సభలు పెడుతోందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూలిపోతుందని పదేపదే అనడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఈ వ్యాఖ్యలను తప్పు బడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో ఇమడలేకపోవడం వల్లనే పలువురు ఎమ్మెల్యేలు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఢిల్లీలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని జోస్యం చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంట్ కోతలు అంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఎక్కడా కరెంట్ కోతలు లేవన్నారు. సర్వేల్లో బీఆర్ఎస్‌కు ఒకటి రెండు సీట్లు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఆ పార్టీకి వచ్చే ఒకటి రెండు సీట్లను కాంగ్రెస్ పార్టీకి వస్తాయని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పదేళ్ల నుంచి బీఆర్ఎస్ మాయమాటలు ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కేసీఆర్‌కు దళితబంధుపై మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ పథకాన్ని తీసుకువచ్చినా నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అన్ని రంగాలను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలా తాము మోసం చేయమన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు ఇస్తామని... అయిదేళ్లలో అందరికీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. సంపదను సృష్టించి పేదలకు పంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను ఆదరిస్తుందని భట్టివిక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామన్నారు. అర్హులందరికీ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు.



## భద్రాద్రి సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ అనుమతి

హైదరాబాద్: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాచలం రామాలయంలో నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవం ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఎట్టకేలకు అనుమతినిచ్చింది. ప్రత్యక్ష ప్రసారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని తొలుత కేంద్ర ఎన్నికల సంఘం తిరస్కరించగా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. మరోవైపు బీజేపీ కూడా శ్రీరామ కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడానికి అనుమతించాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది. ఈ అంశం వివాదాస్పదం కావడంతో ఈసీ తన నిర్ణయాన్ని మార్చుకుని అనుమతివ్వడం గమనార్హం. కాగా, భద్రాచల శ్రీరాముని కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఈసీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కృషి చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం సీఈవో వికాస్‌రాజ్‌కు లక్ష్మణ్ నేతృత్వంలో వినతిపత్రం సమర్పించారు.



## రాష్ట్రంలో వేడెక్కిన వాతావరణం



హైదరాబాద్: రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత నాలుగైదు రోజులుగా కాస్త చల్లబడ్డ గరిష్ట ఉష్ణోగ్రతలు మళ్లీ వేగంగా పెరిగాయి. మంగళవారం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదయ్యాయి. అధిక ఉష్ణోగ్రతలకు తోడుగా ఉక్కపోత... పలు ప్రాంతాల్లో వడగాల్పుల ప్రభావంతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మంగళవారం రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల్లో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత భద్రాచలంలో 42.6 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 22.3 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఖమ్మంలో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 5.1 డిగ్రీ సెల్సియస్ అధికంగా నమోదు కాగా, భద్రాచలంలో 3 డిగ్రీలు, నల్లగొండతో పాటు పలు ప్రాంతాల్లో 2 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదు కావడం గమనార్హం.

# అయోధ్య లో నేటి నుంచి మూడు రోజుల పాటు శ్రీ రామ నవమి వేడుకలు



ఉత్తరప్రదేశ్ :ఏప్రిల్ 16శ్రీరామనవమి వేడుకల సందర్భంగా రామజన్మ భూమి అయోధ్యనగరి సర్వాంగా సుందరంగా ముస్తాబవుతుంది. ఈ సందర్భంగా ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు ఆయోధ్య రామ మందిరాన్ని 20 గంటల పాటు భక్తుల కోసం తెరచి ఉంచాలని నిర్ణయించారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అనంతరం తొలి శ్రీరామన వమి కావడంతో అధికారు లు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.దాదాపు 40 లక్షల మంది వేడుకలకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీరామ మందిర్ ఆలయ ట్రస్టు ఏడు వరుస ల్లో భక్తులను దర్శనానికి అనుమంతించాలని నిర్ణయించింది.శ్రీరామనవమి వేడుకలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. నయా ఘాట్ జోన్, నాగేశ్వర నాథ్ జోన్, హనుమాన్ గర్హి టెంపుల్ జోన్, కనక్ భవన్ టెంపుల్ జోన్ సహా ఇతర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పా ట్లు చేపడుతున్నారు.భక్తులక సౌకర్యార్థం 24 గంటల పాటు పని చేసే విధంగా కంట్రోల్ రూం ను ఏర్పాటు చేశారు. మూడు షిఫ్టుల్లో అధికారులను నియమించనున్నారు. రామజన్మభూమి మార్గంలో అదనంగా 80 సీసీ కెమెరా లు,. 50 చోట్ల వాటర్ కూలర్లను సైతం ఏర్పాటు చేస్తున్నారు.

# ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన రావూరి సాయి అలేఖ్య

## అభినందనలు తెలియజేసిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బంది






బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 16:- మంగళవారం వెలువడిన యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రావూరి ప్రకాషరావు కుమార్తె రావూరి సాయి అలేఖ్య ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. బోనకల్ మండలం ఎల్ గోవిందపుర%శీ% గ్రామానికి చెందిన రావూరి సాయి అలేఖ్య చిన్నతనం నుండే ఐపీఎస్ కావాలని పట్టుదలతో తల్లిదండ్రుల సహకారంతో ఆల్ ఇండియా లెవెల్ లో 938వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు.కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 1105 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. గతేడాది మే 28న ప్రిలిమ్స్ నిర్వహించారు. ప్రిలిమినరీ పరీక్షను క్లియర్ చేసిన వారికి సెప్టెంబర్ 15, 16, 17, 23, 24 తేదీల్లో రెండు షిఫ్టుల్లో మెయిన్స్ పరీక్ష నిర్వహించి.. డిసెంబర్ 8న మెయిన్స్ ఫలితాలు విడుదల చేశారు. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 2, ఏప్రిల్ 9 మధ్య వివిధ దశల్లో పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలు ప్రకటించారు.ఐపీఎస్ గా సెలెక్ట్ అయినా రావూరి సాయి అలేఖ్య కు మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# నామినేషన్ల ప్రక్రియ కు రాజకీయ పార్టీల సహకారం అవసరం

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్16. ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లు మధ్యాహ్నం 3 తర్వాత స్వీకరణ ఉండదు ఎస్సీ, ఎస్టీలకు రూ. 12500 సాధారణ అభ్యర్థులకు 25వేల డిపాజిట్ అభ్యర్థులు 90 లక్షలకు మించి ఖర్చు చేయరాదు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లోక సభ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. మంగళవారం కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అంశాలపై ఆయన కూలంకుశంగా వివరించారు.లోక సభ ఎన్నికల సందర్భంగా ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని , 26 నామినేషన్ల పరిశీలన, 29 న ఉపసంహరణ ఉంటుందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్న 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని,మధ్యాహ్నం 3 తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు.నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు వారితోపాటు, అనుమతించే వ్యక్తులు, వాహనాలు, తదితర అంశాలను కలెక్టర్ వివరించారు. నామినేషన్ వేయడానికి ముందే పోటీ చేసే అభ్యర్థి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకులో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కోసం కొత్త ఖాతా తెరవాలని ఆయన తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12500 /- రూపాయలు, సాధారణ అభ్యర్థులు 25 వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాజకీయ పార్టీ ల ప్రతినిధులకు ఆయన అవగాహన కల్పించారు. నామినేషన్ల



ప్రక్రియ ముగిసిన అనంతరం అభ్యర్థుల ఖరారు తర్వాత ఎన్నికల ఖర్చుల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి, పాటించవలసిన నియమ నిబంధనలు, ప్రజా ప్రతినిధ్య చట్టం పై వివరంగా తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రచురించే కరపత్రాల విషయంలో ప్రజా ప్రతినిధ్య చట్టంలోని 127 -ఏ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుందని తెలిపారు. లోక సభ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు 90 లక్షల కు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మార్నేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్. సురేష్ నాయుడు, బిజెపి పార్టీ నుండి అసెంబ్లీ కన్వీనర్ వేముల కోమల్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షణ అధికారి పవన్ కుమార్, సిబ్బంది హరి పాల్గొన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ జిల్లా అధికారి కార్యాలయం మహబూబాబాద్ వారిచే జారీచేయనైనది.

# ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16: డిండి:- నల్లగొండ జిల్లా డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ వేలాద్రి కోదండ సీతారామ లక్ష్మణ సహిత పంచముఖ ఆంజనేయ స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్.మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో దేవాలయం సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతలను కలిగి,మానసిక ప్రశాంతతను పొంది,భగవంతుని ఆశీర్వాదాలు,భగవంతుని కరుణ కటాక్షాలకు కలిగి ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయంలో మిగిలిన నిర్మాణ పనులకు తన వంతు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ



,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,పాపయ్య,కదారి మల్లయ్య, ,శ్రీశైలం,వెంకటయ్య,అనిల్,సుభాష్,గ్రామ,పరిసర గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## ఓబులవారి పల్లి" శ్రీ రిషి పి యం యూపీ స్కూల్ "నందు శ్రీరామనవమి పండగను ముందస్తుగా ఘనంగా నిర్వహించిన "కరస్పాండెంట్ యువ రాజా"



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలంశ్రీ రిషి పీఎం యుపి స్కూల్ ఓబులవారిపల్లె నందు ముందస్తు శ్రీరామనవమి పండుగను ఘనముగా నిర్వహించడం జరిగినది కరస్పాండెంట్ యువ రాజా మాట్లాడుతూ అందరికీ ముందుగా శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అలాగే పండుగ గురించి విద్యార్థులకు తెలియజేస్తూ రామనవమి అనేది హిందూమతంలో అత్యంత ప్రాచుర్యం పొందిన దేవతల్లో ఒకరైన రాముని జన్మదినాన్ని జరుపుకునే పండుగ దీనిని విష్ణువు యొక్క ఏడవ అవతారము అని కూడా పిలుస్తారు అతని నీతి సత్ప్రవర్తన మరియు సద్గుణం ద్వారా ఆదర్శవంతమైన రాజుగా ప్రజల మనసులో నిలిచాడని ఈ పండుగ హిందూ క్యాలెండర్ మొదటి నెల అయిన చైత్ర మార్చి ఏప్రిల్ యొక్క చంద్ర చక్రంలో ప్రకాశవంతమైన సగం శుక్లపక్షం 9వ రోజున వస్తుంది హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ మా పాఠశాల యందు విద్యార్థులకు శ్రీరామనవమి ఏ విధముగా జరుపుకోవాలని శ్రీరాముని వేషధారణలో విద్యార్థి చూడడానికి ఎంతో చక్కగా ఉన్నారని ఈ రోజుల్లో పల్లెల్లో చేసుకునే పండుగలలో శ్రీరామనవమి ఎంతో గొప్ప పండుగ అని ఆమె తెలియజేయడం జరిగినది ఆరోజు జరుపుకునే వడ పప్పు బెల్లం పానకం చేసి విద్యార్థులకు



ఇవ్వడం జరిగినది విద్యార్థులు ఎంతో ఆనంద ఉత్సాహముతో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమములో విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా పాల్గొనడం జరిగినది



## రాములోరి కళ్యాణానికి సగర వంశస్తుల పట్టు వస్త్రాలు

### భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రతో తరలివచ్చిన సగర సంఘం

జనసముద్రం ఏప్రిల్ 16 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. పట్టు వస్త్రాలు తలంబ్రాలతో భద్రాచలంలో సగరుల ర్యాలీ భద్రాచలం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి సగర వంశస్తులైన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకులు మంగళవారం పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, వడి బియ్యం స్వామివారికి అందజేశారు. తాము శ్రీరాముని వంశస్థులము సగరులమని భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పది రోజులపాటు పాదయాత్ర చేపట్టి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను భద్రాచలం పురవీధులలో మంగళ వాయిద్యాలతో ఊరేగించి స్వామివారి దేవాలయం పూజారులకు అందజేశారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరామచంద్రుని వారసులుగా ఇకముందు ప్రతి సంవత్సరం కల్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తామే భద్రాచలంలో జరిగే కళ్యాణానికి అందజేస్తామని తెలిపారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సలహాదారులు కేపీ రామ్ సగర, యాదాద్రి సగర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కేపీ రాములు సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ సలహాదారులు చాతిరి వెంకట్రావు సగర, రాష్ట్ర నాయకులు దిండి శేఖర్ సగర, దామోదర్ సగర, చీర్ల విష్ణు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి సగర, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి రవి సగర, యాదాద్రి జిల్లా అధ్యక్షులు బూరుగుపల్లి నరసింహ సగర, గద్వాల జిల్లా అధ్యక్షులు మిరపకాయల వెంకటేష్ సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగర, సీనియర్ సంఘం నాయకులు ఉప్పరి మల్లేశం సగర, నరసింహ సగర, రవి సగర తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16: డిండి:- నల్లగొండ జిల్లా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం తహసిల్దార్ తిరుపతయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులు ఒక లక్ష 116 రూపాయల చొప్పున 71 మందికి తల్లుల పేరున చెక్కులు మంజూరు అయిన వారికి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ నాయక్,సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా,కార్యాలయము సిబ్బంది,లబ్ధిదారులు,ఇతరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 16, పాపన్నపేట మండల కేంద్రమైననార్సింగి గ్రామంలో మంగళవారం నాడు గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మకు పెద్ద ఎత్తున బోనాలు, ఓడి బియ్యం, సమర్పించి వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు ఎల్లమ్మను దర్శించుకునేందుకు గ్రామస్తులంతా ఎల్లమ్మ సన్నిధికి చేరుకున్నారు ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనాలు సమర్పిస్తామని గౌడ సంఘం అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలో అనిల్, రవి, సంఘమేష్, తదితరులు పాలొగొన్నారు



## ఏలూరు నగరంలో యువతకు ఉపాధి కల్పిస్తాడమే ఇండియాకూటమి కృషి చేస్తానని హామీ ఇచ్చిన. కావూరు లావణ్య

జన సముద్రంన్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 16ఏలూరు అసెంబ్లీ అభివృద్ధికి బండి వెంకటేశ్వరరావు కావూరి లావణ్య గార్లకు ఓటు వేసి గెలిపించండి ..ఏలూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి కావూరి లావణ్య ఎన్నికల గుర్తు హస్తం,ఏలూరు శాసనసభ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు ఎన్నికల గుర్తు కంకి కొడవలి గుర్తులపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని దక్షిణపు వీధి,15, డివిజన్ల ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఏలూరు నగరంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, బిజెపికి అడుగులకు మడుగులొత్తుతూ రాష్ట్ర ప్రయోజనాలను వైసిపి, తెలుగుదేశం జనసేన పార్టీల కూటమి తాకట్టు పెడుతున్నాయని విమర్శించారు.గత ప్రభుత్వాలు విస్మరించిన అభివృద్ధిని ఏలూరు నగరంలో చేయడానికి ఏలూరు పార్లమెంటు ప్రజల సమస్యల పరిష్కారానికి కంకి కొడవలి గుర్తుపై,హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఏలూరు నగరంలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా ఇండియా కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ సహాయ కార్యదర్శి కురెళ్ల ప్రసాద్, ఉప్పులూరి రవి,జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,ఏరియా సమితి సభ్యులు గేదెల నాగేశ్వరరావు,కడుపు కన్నయ్య,రెడ్డి శ్రీనివాస్ డాంగే,సీపీఎం నాయకులు పి కిషోర్, బి సోమయ్య, జె గోపి, జి కోటేశ్వరరావు మీసాల సత్యం, అల్లం వెంకటేశ్వరరావు, శేఖర్, సింహాచలం,కాంగ్రెస్ నాయకులు దండు బోయిన చంద్రశేఖర్,కట్టె మూర్తి,సేవాదళ్ సుబ్బారావు, రాయల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## న్యాయస్థానంపై మరింత నమ్మకం కలిగింది :- దళిత ప్రజా సమితి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 16శిరోమండనం కేసు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు విశాఖ కోర్టు జైలు శిక్ష విధించటందళితుల ఆత్మగౌరవం మరింత బలపడిందిదళిత ప్రజా సమితి,వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ హర్షం వ్యక్తం చేశారుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో దళితుల శిరోమండనం కేసు 28 సంవత్సరాల తర్వాత తీర్పురావటం దళితుల ఆత్మగౌరవం మరింత పెరిగేలా చేసిందని దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ పేర్కొన్నారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1996 లో ఐదుగురు దళితులను హింసించి ఇద్దరుని శిరోమండనం చేసిన కేసులో దళితులు ఏమాత్రం ప్రలోభాలకు గురి కాకుండా నిలబడ్డారు దానికి గాను న్యాయస్థానం పై నమ్మకం కలిగేలా తీర్పు చెప్పి,న్యాయం బతికి ఉందని నిరూపించారని ఇకనైనా దళితులపై దాడులు చేసే ముందు ఆలోచించాలని లేకపోతే ఇలానే జరుగుతుందని చట్టంపై మాకు అపారమైన నమ్ముకుఉందని అలాగే త్వరలో వీధి సుబ్రమణ్యం కేసులో నిందితులను కూడా కోర్ట్ శిక్షించాలనికోరారు.రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని కాపుదాసి రవికుమార్ అన్నారు




## కాంగ్రెస్ పార్టీ లో సిటు ఆశించి మోస పోయాను

### ఏలూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆవేదన

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 16ఏలూరు,ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి అనేకసంఘ కార్య కలాపాల్లో అనేక ఉద్యమాలలో పాల్గొన్నానని ఏలూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. లేడీస్ క్లబ్ లో మంగళవారం ఉదయం పాత్రికే యులు సమావేశంలో నిర్వహించారు. వైఎస్ షర్మిల ఒక రాజకీయ వ్యాపారిగా మారి టికెట్లు అమ్ముకుని నన్ను నిలువునా మోసం చేసారని, ఎంపీ టికెట్ గాని చింతలపూడి ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని నిలువునా మోసం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. నా మద్దతు దారుల కోరిక మేరకు స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాను అభివృద్ధి చేయాలని విద్య నభ్యసిస్తున్న సమయంలో కలలు క్షన్ వాడినని, ఆ కల సాకారం కోసం బరిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 22న నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల నేతలు మత్తె బాబీ, కాపుదాసి రవి లు మాట్లాడుతూ దళితులు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తు కొండపల్లి శ్రీనివాస్ ను గెలిపించాలని కోరారు.



## ఏలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి . ఎంపీ మరియు ఎమ్మెల్యే కి అఖండ మెజార్టీ రావాలని కోరిన బద్దనిశ్రీనివాస్

జనసముద్రంఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 16 మే 13 జరగబోవు ఎన్నికల మహా సంగ్రామంలో భాగంగా ఏలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఆళ్ల నాని మరియు ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ గెలిపించుటకు ఏలూరు మూడో డివిజన్ గౌరవ కార్పొరేటర్ మాజీ స్మార్ట్ సిటీ చైర్ పర్సన్ బొద్దాని అఖిలమ్మ గారి ఆధ్వర్యంలో ఈరోజు సత్యనారాయణపేటలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించడం జరిగినది



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని వీడి తెలుగు దేశం పార్టీలో చేరిన 15 కుటుంబాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. పట్టణంలోని వడ్డెర కులానికి చెందిన బత్తుల రాముడు మరియు 15 కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరడం జరిగింది. వారికి బ్రహ్మానందరెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



### టీడీపీ పార్టీ ని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన 10 కుటుంబాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని రామచంద్రాపురం తండా గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టిడిపి పార్టీని విడిచి వైసిపి పార్టీలో చేరారు. వీరికి పల్నాడు జిల్లా అభివృద్ధి మండల చైర్మన్, పల్నాడు జిల్లా వై యస్ ఆర్ సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , రామచంద్రాపురం తండా గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ కేసులో అన్ని విషయాలు పరిశీలించి ముద్దాయికి శిక్ష పడేలా చేస్తానని బాధితులకు మాటిచ్చిన ఎస్పీ మేరీ ప్రశాంతి



జనసముద్రంన్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 16 జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ యొక్క ప్రత్యేకమైన పర్యవేక్షణ వలన ముద్దాయిలకు శిక్ష బాధితులకు భరోసా కనిపించడం వలన అన్ని కేసులలో అన్ని కేసులలో ముద్దాయిలకు గౌరవ న్యాయస్థానాలలో శిక్షలు విధించుచున్నట్లుగాను పెదపాడు పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 256/2021 447 376 (2)(%ఌ) 376(2)(ఌ) ఞాజ% కేసులో ముద్దాయి కి ఏలూరు జిల్లా ఐదవ అదనపు సెషన్స్ జడ్జి, మరియు స్పెషల్ కోర్ట్ ఫర్ ట్రయిల్ ఎగైనెస్ట్ వుమెన్ జడ్జి గౌరవ శ్రీమతి రాజేశ్వరి ముద్దాయిపై సాక్షులు రుజువైన నేపథ్యంలో ముద్దాయి అయినా సాకా శివ తండ్రి పెంటయ్య, 25 సంవత్సరములు, కులం మాల, పాత ముప్పరు గ్రామము పెదపాడు మండలం అను వానికి ఈరోజు అనగా 16.04.2024 వ తేది నాడు 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000 రూపాయలు జరిమానా లను విధించినారుకేసు యొక్క వివరాల ది.20-08-2021 తెల్లవారుజుముని, మా అమ్మమ్మకు చికత్స నిమిత్తం. ఆమె యొక్క అమ్మమ్మ, తాతయ్య ఇద్దరూ ఆసుపత్రి విజయవాడ వెళ్ళినట్లు, ఆమె ఇంటి దగ్గర ఉండాగ. ఉదయం సుమారు 9: గంటల సమయంలో ఇంట్లో పిర్యాధీ ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన సాక శివ మా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెను మంచము మీద పడేసి బలత్కరించి వెళ్లిపోయినట్లు ఆమె అందట భయం. భయంగా కంగారుగా ఉండి. అదే గ్రామంలో ఉంటున్న ఆమె అత్తయ్య ఇంటికి సుమారు 10-00 గం.ల సమయంలో జరిగిన విషయం గురించి ఆమె అత్తయ్య కి జరిగిన విషయం చెప్పినట్లు, గతంలో కూడా ఇంట్లో ఎవరూ లేకుండా నేను ఒంటరిగా ఉన్న సమయంలో శివ నాలుగు సార్లు కలంకారం చేసినట్లు ఈ విషయం ఎవ్వరికి చెప్పవద్దు. ఐ లవ్ యు అనేవాడు. నేను మా అత్తయ్య ఇంటి వద్ద ఉండగా అటు వైపుగా వస్తున్న పాక శివ ను చూపించినాను అని ఆమె యొక్క అత్తయ్య శివని పిలిచేసరికి శిని అక్కడి నుండి పారిపోయాడు. ఈ విషయమై మా అత్తయ్య పెదపాడు పోలీసు స్టేషన్ లో రిపోర్టు ఇవ్వక అప్పటి ఎస్సై జ్యోతిబాసు కేసును నమోదు చేసినట్లు సదరు కేసులో అప్పటి ఏలూరు రూరల్ సీఐ అనుసూరి శ్రీనివాసరావు దర్యాప్తును చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి సదరు కేసులో దర్యాప్తు అనంతరం ఛార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేసినారు.ముద్దాయి శిక్ష విధించడం లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి రామాంజనేయులు ఐదవ అడిషనల్ డిస్టిక్ట్ సెషన్స్ మరియు స్పెషల్ కోర్ట్ ట్రయిల్ ఎగైనెస్ట్ ఉమెన్ కోర్టు నందు వాదనలు వినిపించగా గౌరవ జడ్జి గారు ముద్దాయి కి శిక్ష విధించినారు ముద్దాయి కి శిక్ష పడుటలో సాక్షులను కోర్టు వారి ఎదుట ప్రవేశ పెట్టిన ఇప్పటి పెదవేగి సీఐ కె.శ్రీనివాస్ కుమార్ పెదపాడు ఎస్ఐ శుభ శేఖర్, కోర్ట్ కానిస్టేబుల్ పవన్ కుమార్ లను అభినందించిన జిల్లా ఎస్పీ

# ఎంపీ సీటు గెలిచి బాబుకు కానుక ఇస్తా: పుట్ట మహేష్ కుమార్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 16ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలని కూటమి ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ అన్నారు నేడు ఏలూరు జిల్లా ఏలూరు ఆయన క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏలూరు ఎంపీగా గెలుపొంది చంద్రబాబు నాయుడుకు కానుక ఇస్తా అన్నారు. ఏలూరు జిల్లాలో ఉన్న పోలవరం, చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు రానున్న ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కోడి కత్తి దాడి ఇప్పుడు రాయి తగిలిందని ముఖ్యమంత్రి జగన్ డ్రామా ఆడి సింపతి పొందుదామని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆయన గురించి ప్రజలకు అంత తెలిసిపోయిందని మళ్లీ ఆయనను నమ్మే ప్రసక్తి లేదని అన్నారు. టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి మహేష్ కుమార్ కు ఢిల్లీ స్థాయిలో మంచి పరిచయాలు ఉన్నాయని ఆయన గెలిస్తే ఏలూరు పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందని వాపోయారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు కటికలపూడి గోవింద్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభ్యర్థులను గెలిపించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలి





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు క్షేత్రస్థాయి నుండి కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి పనిచేయాలని విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య సూచించారు. మంగళవారం మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ఏరియాలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలోని జనసేన, బిజెపి కార్యకర్తలను కలుపుకుని వెళ్లి ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. పల్నాడు ప్రాంత అభివృద్ధి తోపాటు పలనాడు ప్రాంతానికి వరికపూడి ప్రాజెక్టు ద్వారా సాగు తాగునీరు అందించే కార్యక్రమాలతో పాటు యువతకు ఉపాధి తదితర అంశాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఎన్డీఏ కి మద్దతిచ్చే ఎమ్మార్పీఎస్ తోపాటు కలిసి వచ్చే సంఘాలతో సమావేశాలు నిర్వహించి అభ్యర్థులు విజయం సాధించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో పంగులూరు అంజయ్య, కొమెర దుర్గారావు, నేరేటి వీరాస్వామి యాదవ్, పులిహరి, గుండాల శ్రీనివాసరావు, క్రాంతి కుమార్ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రాష్ట్ర కార్యదర్శులుగా అంజయ్య ,రామాంజనేయ రెడ్డి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్16, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం.మాచర్ల.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాచర్ల నియోజకవర్గానికి సంబంధించి పంగులూరి అంజయ్య , కళ్లెం రామాంజనేయరెడ్డి లను రాష్ట్ర కార్యదర్శులుగా నియమించారు . ఈ సందర్భంగా వీరిరువురు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో సభ్యులుగా చేసినందుకు మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## హనుమాన్ దేవాలయం లో శ్రీసీతారాముల కళ్యాణం



వెల్దండ,ఏప్రిల్,17( జనసముద్రం న్యూస్)వెల్దండ మండలంలోని చేర్కూర్ గ్రామం లో గల హనుమాన్ దేవాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణం జరుగుతుందని కార్య నిర్వాహకులు తెలియజేశారు,కార్యక్రమానికి చుట్టూ పక్కన ఉన్న అన్ని గ్రామాల భక్తజనులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి అందరూ వచ్చికార్యక్రమంలో పాలుపంచుకొని శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీర్వాదాలు స్వీకరించి జన్మ, జన్మల పుణ్యాన్ని సంపాదించు కొనగలరని కార్యనిర్వాహకులు కోరారు



## పేటసన్నెగండ్ల గ్రామంలో జరిగిన "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం

జనసముద్రంన్యూస్,ఏప్రిల్ 16, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి. మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో గల బీసీ కాలనీ లో బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ ప్రోగ్రాం నిర్వహించి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు బూసా రామాంజనేయులు, కారంపూడి మండల మాజీ అధ్యక్షులు చప్పిడి రాము మరియు గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవ ఆహ్వాన గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవ ఆహ్వాన గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,బీబీనగర్ మండల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,రంగోల్ల వంశీ ముదిరాజ్,కలకొండ జయప్రకాష్ గుప్తా,చినాల జంగయ్య యాదవ్,ఉడత నవీన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకులకు... వెన్నులో వణుకు పుట్టిస్తున్న "అరవ శ్రీధర్"

## రైల్వే కోడూర్ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి "అరవ శ్రీధర్ ని" ఘనంగా ఆశీర్వదిస్తున్న ప్రజలు

## రోజు రోజుకి పెరుగుతున్న ఎన్డీఏ కూటమి మద్దతు... ఎండను కూడా లెక్కచేయకుండా జన సముద్రంగా మారి... ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోరైల్వే కోడూరు మండలం లక్షింగారిపల్లి పంచాయతీ లో ,అబ్బినాయుడిపల్లి,యానాదిపల్లి,హరిజనవాడ , ప్రచారం లో భాగంగా బాబు చేపట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న రైల్వేకోడూరు ఎన్డీఏ కూటమి "అభ్యర్థి అరవ శ్రీధర్ " డేర్ అండ్ డైనమిక్ యూత్ లీడర్... తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి వారి సతీమణి శిరీష ,ఈ కార్యక్రమంలో ,పగడాల చంద్రశేఖర్ , పగడాల వెంకటేష్, ఉరుకూటి నాగరాజు, సర్పంచ్ సంయుక్త, నరసింహులు, ముద్దపూల రామసుబ్బయ్య, బీదం నవీన్ కుమార్, శ్రీకారం ప్రకాష్, సౌరం సాయి, జయప్రకాష్, కోమ్మ శివ, నీలకంఠయ్య, సర్పంచ్ చంద్ర, మర్రి చిన్నయ్య, కోట లోకనాథం, ఏసుబు , సుకుమార్ రెడ్డి, పరమేశ్వర్, కోట శివయ్య, బి రాజేష్, చంటి, కె సుబ్బారాయుడు, హరి, బాబు, బి రెడ్డయ్య, బి నాగరాజు, నారాయణరెడ్డి, మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

### ఓబులవారిపల్లి మండలం

ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లి పంచాయతీ నందు "సూపర్ సిక్స్ డోర్ టు డోర్" కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి.. మీ అమూల్యమైన ఓటు గాజు గ్లాసు మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యాలని కోరిన రైల్వే కోడూర్ టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు, మరియు తనయుడు తెలుగుదేశం యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ..ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పున్నాటి వాసుదేవరెడ్డి ,కళ్ళ చలపతి ,వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, జెడ్పిటిసి నాయు డోరి రమణ ,అనిత దీప్తి ,సూర్యనారాయణ రాజు, గోసూరి శ్రీనివాసులు నాయుడు, ఎక్స్ సర్పంచ్ వైకోట బాలాజీ, చంద్రమౌళి, చెన్నరాజుపూరు మాజీ ఎంపీటీసీ జోగినేని మనీ, ఓబులవారిపల్లె ఎస్ అక్బర్ వల్లి.. ఎక్స్ ఎంపీటీసీ బాబయ్య, రెడ్డి భాష రెడ్డి, ముక్క వారి పల్లి జగదీశ్వర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మంగంపేట అనుమల గుండం చంద్ర, కోటకొండ రామయ్య ,దేశ బోయిన ప్రసాద్ ,ముప్పాల రాజశేఖర్ రాజు.. జెట్టి వెంకటరమణ, చింత శివ యాదవ్, చింత వెంకటసుబ్బయ్య, చింత అనిల్, చింత నాగేంద్ర, అల్లసాని శ్రీనివాసులు, ఎక్స్ సర్పంచి చింత సుబ్బయ్య, అల్లసాని సురేంద్ర మొదలగు గ్రామ ప్రజలు తెలుగుదేశం అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది..



# మైనంపల్లిలో భారాస పార్టీ ఖాళీ



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:16 దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బ్రిడ్జి తండా కు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు.మాజీ వార్డు సభ్యులు బాలాజీ, లచ్చీరాం, బాగు,బధ్య, స్వామీ .మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ,యువకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి బలపరిచిన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ కి రాహూల్ గాంధీ కి మద్దతుగా నిలబడదాం అని పార్టీ కుటుంబ శ్రేణులకు దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పి ఏ సీ యస్ చైర్మన్ వెణుధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రుక్మా రెడ్డి,మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు శంసిర్ అలీ, పీ ఏ సి యస్ డైరెక్టర్ సీత్య, మాజీ సర్పంచులు శ్రీను, అంజయ్య, పాండు, యాదయ్య,యువకులు శ్రీను,మకట్ లాల్, పులిజల వెంకటయ్య, బద్య,శ్రీకాంత్, బద్దు, చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యను నిర్లక్ష్యం చేస్తున్న రాజకీయ పార్టీలను నిలదీయండి.- ప్రజలకు పిలుపునిచ్చిన ప్రా.లక్ష్మీనారాయణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 16 విద్యారంగ పీపుల్స్ మేనిఫెస్టో విడుద - అన్ని పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్.ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసి, విద్యా కార్పొరేటీకరణకు అండగా నిలవడంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కనిపిస్తుందని, నాణ్యమైన ఉచిత సమాన విద్య కోసం అలాంటి పార్టీలను ప్రజలు నిలదీయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొ. లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో విద్యారంగ సమస్యలపై రూపొందించిన విద్యారంగ పీపుల్స్ మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. అనంతరం చుంచు శ్రీశైలం, భాస్కర్ ల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రొ. లక్ష్మీనారాయణ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం సిల్లబస్ మార్చే సాకుతో చరిత్ర వక్రీకరణ దశను దాటిపోయి, మొత్తంగా చరిత్రనే మార్చేస్తుందని ఆరోపించారు. కొందరికే విద్య అనే నినాదం బీజేపీ సైద్ధాంతిక వాదమని, విద్య ద్వారా ప్రజల్లో వచ్చే చైతన్యం, తద్వారా మొలకెత్తే ప్రశ్నలు అంటే ఆ పార్టీకి భయమని అందుకే ఆశాస్త్రీయత, అవిద్య, అజ్ఞానం వైపు ప్రజలను నడిపిస్తుందని అన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్న ఆ పార్టీకి వారు పైకి చెప్తున్నట్లు హిందు మత ఉద్ధరణ వారి లక్ష్యం కాదని, ఆ ముసుగులో దేశ వనరులను దోచుకోవడం, బడా వ్యాపారవేత్తలకు దోచిపెట్టడమేనని విమర్శించారు. వాలంటీర్లు, కౌన్సిలర్లు, ధార్మిక స్వచ్ఛంద సంస్థల పేర్లతో విద్యారంగంలోకి నేరుగా జొరబడి విద్యలో జ్యోతిష్యం, అభూత కల్పనలు వంటి తిరోగమన విధానాలను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే కీలకమైన విద్య పట్ల ఇతర రాజకీయ పార్టీల చిన్నచూపు సమాజం క్షమించరాని నేరం అవుతుందని హెచ్చరించారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో అన్ని పార్టీలు తమ మేనిఫెస్టోలో విద్యారంగ మౌలిక అంశాలను చేర్చాలని డిమాండ్ చేశారు. ఆశాస్త్రీయ, అలౌకిక, చైతన్య రహత విద్యతో పాటు, ఆ విద్యను అందించజూస్తున్న పార్టీలను కూడా తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా నాయకులు బలాస్టి రమేష్, సోమ విష్ణువర్ధన్,చీకటి ఉపేందర్,డీటీఫ్ నాయకుడు ఎన్ ఉపేందర్ రెడ్డి, టీపీటీఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్ష,కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, ఎస్ విద్యాసాగర్, నాయకులు ఏ గోవర్ధన్, కే వెంకటేశ్వర్లు, కోడెం శ్రీనివాస్,గోనె కార్తిక్,బి మోహన్, వి ఎం డి రఫిక్, జి మురళి,బి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ వార్డు సభ్యులు సోమ ముత్యాలు పుట్టినరోజు వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో జిల్లా మరియు మండల నాయకులు ఆధ్వర్యంలో సోమ ముత్యాలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,మాజీ ఎంపీటీసీలు బండారు ఆగమయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,నాయకులు కాసుల సత్యనారాయణ,మంగ అశోక్,వీరేశం,లాలయ్య,బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా 5కె రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్.16 రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు అవగాహన ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా స్వీప్ 5 కె రన్ ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసి బస్టాండ్ వద్ద జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారతదేశంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన ఓటు శాతం కంటే ఎక్కువగా ఈసారి ఎన్నికల్లో నమోదు కావాలని కోరారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కువినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటు హక్కు అని దానిని ప్రజలు గుర్తించాల్సిన అవసరముందన్నారు. కళాశాలలతో పాటు విద్యా సంస్థల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. అదే విధంగా వివిధ నియోజకవర్గాల పరిధిలోనూ వినూత్న ఓటరు జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక కళాకారుల బృందం ఓటు హక్కు వినియోగంపై పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ స్వీప్ 5కె రన్ బస్టాండ్ వద్ద ప్రారంభమై అండర్ బ్రిడ్జ్ , జిల్లా ఆసుపత్రి, నెహ్రూ సెంటర్ ద్వారా ఎం.ఆర్.ఓ కార్యాలయం వరకు చేరుకొని ముగిసింది. ఈ 5కె రన్ లో విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్,డి.ఎఫ్.ఓ బత్తిని విశాల్, ట్రైనీ ఐ.పి.ఎస్. పండరి చైతన్, అదనపు ఎస్పీ చెన్నయ్య, ఆర్డీఓ అలివేలు, స్వీప్ నోడల్ అధికారి జీనుగు మరియన్న, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి, మునిసిపల్ కమీషనర్ రవీందర్, డి.ఈ.ఓ రామారావు, పశు సంవర్ధక శాఖ అధికారి సుధాకర్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్ ,స్థానిక ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్.వై.కె కోఆర్డినేటర్ అవినాష్, ఇతర జిల్లా అధికారులు,వైద్య అధికారులు, డి.ఆర్.డీ.ఏ సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు,యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శాతవాహన కాలంనాటి , వీరాంజనేయ దేవాలయ పునర్ ప్రతిష్ట గజస్తంభ స్థాపన



రాజన్న సిరిసిల్లజిల్లా,న్యూస్,జనసముద్రం , న్యూస్, ప్రతినిధి, ఏప్రిల్ 16, మల్లారెడ్డిపేట్ విలేజ్, గంభీరావుపేట్ మండల్,15-04-2024. గజ స్తంభ ప్రతిష్టాపన, మహెూత్సవం, శ్రీ వీరాంజనేయ స్వామి టెంపుల్, శాతవాహన, పురాతన కాలంలో నిర్మించిన, దేవస్థానం., ఆ రోజుల్లో, నిర్మాణం కు నోచుకోని గజస్తంభ స్థాపన, ఈ కాలంలోపునర్దశ , ధ్వజస్తంభ ప్రతిష్టాపన, ఈరోజుల్లో కార్యక్రమంనిర్వహించడం ,సంతోషకర మైనవిషయం, ముఖ్యపాత్ర సభ్యులు, వారియొక్కవివరాలు, మల్లారెడ్డిపేట్, విలేజ్, కార్యక్రమంలో, పాల్గొన్నవారి, పేర్లు. కమిటీ, చైర్మన్, బుచ్చల మణిదీప్ రెడ్డి,, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలుపాలకవర్గం, భక్తుల ప్రోత్సాహంతో విరాళముతో, భక్తులుపురోహితులసమక్షంలో, మల్లారెడ్డిపేటవిలేజ్ ప్రజలు, గౌరవ సభ్యులుప్రతి ఒక్కరు, శుభ, కార్యక్రమంనిర్వహించడాని, గౌరవ ఆశీర్వదించడంజరిగింది, వీరాంజనేయ, టెంపుల్, భీముని మల్లారెడ్డి పేట్, గంభీరావుపేట్ మండల్, రాజన్నసిరిసిల్ల జిల్లా,

# సామ్రాట్అశోక చక్రవర్తి గారి 305వ జయంతి వేడుకలు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:16 దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా సంఘాలజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ మరియు వడ్త్యా దేవేందర్ నాయక్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఘోర మానవ విషాదం నుంచి గుణపాఠం నేర్చుకుని శాంతి మార్గం ఎంచుకున్న అశోకుడు చక్రవర్తిగా రాజ్య ధర్మం ప్రకారం సాగించిన యుద్ధంలో మానవ రక్తాన్ని చూసి చలించి పోవడమే కాదు శాశ్వతంగా మనసు మార్చుకొని బౌద్ధమతం స్వీకరించి చరిత్ర సృష్టించారు అశోకుడు అంటే దుఃఖం లేని వాడు దుఃఖం దరిచేరని వాడు అని లోకాన్ని శ్లోకం లేని సమధర్మం సమానంగా అన్ని మతాల వారు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని మార్పు తీసుకొచ్చిన మహనీయుడిని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, చోల్లేటి భాస్కరాచారి అల్లంపల్లి శ్రీను, పున్న శ్రీను, టీఎంహెచ్ఛీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, నాగిళ్ళ వెంకటయ్య, మాతంగి కాశయ్య, పూల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



# జన్నారం వాసికి గౌరవ డాక్టరేట్

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామంలోని అక్కపెల్లి గుడెం కు చెందిన జాడి రాజేంద్ర కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ఫార్మసీ విభాగంలో ప్రొఫెసర్ ఎస్ శ్రీను నాయక్ పర్యవేక్షణలో "ఫార్మలేషన్ డెవలప్మెంట్ అండ్ క్యారెక్టర్ ఆఫ్ గ్యాస్ట్రో డెలివరీ సిస్టం" అనే అంశంపై చేసిన పరిశోధన పై డాక్టరేట్ అందుకున్నారు వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం పొనకల్ గ్రామం అక్క పెల్లి గూడెం నివాసితులైన జాడి రాజ లింగం , తులసి దంపతుల ద్వితీయ కుమారుడు రాజేంద్ర కుమార్ చిన్నప్పటినుండి చదువుల్లోనూ ఆటల్లోనూ చురుగ్గా ఉండేవాడు పాఠశాల విద్యాభ్యాసం జన్నారంలోని గవర్నమెంట్ పాఠశాలలో చదువుకొని ఉన్నత చదువులు హైదరాబాదులో పూర్తి చేశారు ఉస్మానియా యూనివర్సిటీలో నేడు డాక్టరేట్ అందుకున్నారు రాజేంద్ర కుమార్ కు డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు , స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నార్సింగ్ లో బిజెపి బూత్ అధ్యక్షుల ప్రచారం



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 16 (పాపన్నపేట ) బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావుకు మద్దతుగా పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగ్ బూతు అధ్యక్షుల ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రధాన నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కాబోతున్నారని మెదక్ పార్లమెంట్లో రఘునందన్ రావు ను బహుమతిగా ఇద్దామని ఓటర్లను అభ్యర్థించారు ప్రజల్లో భారతీయ జనతా పార్టీ పట్ల మంచి స్పందన ఉందని బూత్ అధ్యక్షుడు తెలిపారు

# మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి

**మాదిగ సమాజానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి బేషరతుగా. రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**

**రేవంత్ రెడ్డి కేవలం మాల సామాజిక వర్గానికి కొమ్ము కాస్తున్నాడు**

**మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి**

**బోడ సునీల్ మాదిగ**

**ఎమ్మార్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:16 ఎమ్మార్పీఎస్ ఉద్యమంపై మరియు మా అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి రోజున నారాయణ పేటలో జనా జాతర పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మరియు మందకృష్ణ మాదిగ కి నిత్యం అండగా ఉన్న అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది ఆయన వల్ల ఏరోజు కూడా మాకు మా ఉద్యమానికి మద్దతుగా లేదు అనేది నిజం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రేవంత్ రెడ్డి మాదిగలపై తన మనసులో నింపుకున్న విషాన్ని ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి ఈ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 80లక్షల మంది మాదిగలు ఉంటే జనాభా ప్రాతిపదికన మాదిగలకు రావాల్సిన రాజకీయ వాటాను రాకుండా చేసింది రేవంత్ రెడ్డి. కావున రేవంత్ కేవలం మాల సామాజిక వర్గానికి మాత్రమే కొమ్ము కాస్తూ మాదిగలను రాజకీయంగా అణిచివేసేందుకు కుట్ర చేస్తున్నాడు రేవంత్ రెడ్డికి జడ్పీటిసి నుంచి మొన్నటి మల్కాజిగిరి ఎంపీ వరకు రాజకీయ భిక్ష పెట్టిందే మాదిగలు అని స్వయంగా ఆయనే చాలా వేదికల మీద మాట్లాడిన వాటి రికార్డు ఉన్నాయ్ కాదని చెప్పే దమ్ము ఉందా . నీవు ఏరోజు అండగా లేవు గాని నీకు మాత్రము ఎమ్మార్పీఎస్ మద్దతునే ఇన్ని పదవులు వచ్చాయి. అనేది మార్చిపోకు ఎమ్మార్పీఎస్ ఉద్యమంపై మందకృష్ణ మాదిగ పై విమర్శించే అర్హత లేదని హెచ్చరిస్తున్నాం .త్వరలోనే మాదిగలను మోసం చేసినందుకు నీ ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్లమెంట్ ఒకటి అసెంబ్లీ యస్.సీ రిజ్వడ్ స్థానాలు ఉంటే కనీసం రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకు కేటాయించేది పోయి కనీసం ఒక్కటైనా ఇవ్వాకుండా ఇప్పుడు అసెంబ్లీ స్థానం ఇవ్వాకుండా మోసం చేసింది. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే రేవంత్ రెడ్డి కదా .ముమ్మాటికీ మాదిగల వ్యతిరేకులు ఈ ఇద్దరు కాబట్టి మాదిగ సమాజం అంత ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెపుతాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్ మాదిగ,మాచర్ల వెంకట్ మాదిగ,జిల్లా ప్రశాంత్ మాదిగ వంగూరి నరేష్ మాదిగ మాచర్ల శ్రీను మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం మైనార్టీల సంక్షేమం టిడిపి తోనే సాధ్యం





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల పట్టణంలోని 28,29వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల పురపాలక సంఘ పరిధిలో ఎంతమంది ముస్లిం మైనారిటీలకు రుణాలు ఇచ్చారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయంలో ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా, విదేశీ విద్య తోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి సంబంధిత అంశాలలో శిక్షణ కల్పించి పనిముట్లు సైతం అందించి వారి ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందించింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే మాచర్ల పురపాలక సంఘ చైర్మన్ పదవిని కట్టబెట్టి సముచిత స్థానాన్ని ఇచ్చామన్నారు. ప్రస్తుత పాలకుల కంటే తనకు అవకాశం ఇస్తే మెరుగైన అవకాశాలు సంక్షేమ పథకాలు అందించి చూపుతానని అన్నారు. వార్డులో పర్యటించిన బ్రహ్మారెడ్డికి ముస్లిం మైనార్టీలు బ్రహ్మారథం పట్టారు. ఈ కార్యక్రమంలో యెనుముల కేశవరెడ్డి , జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు , టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు , బీజేపీ పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్ , విద్యాధరణ మురళి , బాబు ఖాన్ , నాగూర్ భాష , సైపుల్ల మైనా , హుస్సేన్ బాబు , జబ్బారు , మున్న వలి , బొజ్జ అల్లా బక్షు , మదీన్ లాల , వినోద్ కుమార్ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఏమి జరుగుతుంది ?

## విశ్వవిద్యాలయం ఆత్మహత్యలకు నిలయంగా మారింది

## (18) మంది పైన సూసైట్ నోట్ వ్రాసి.. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని.. రేను



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రాజంపేట పట్టణం అన్నమాచార్య విశ్వవిద్యాలయం మహిళా వసతి గృహంలో నంద్యాల కు చెందిన మహేంద్రకర్ రెను, బీటెక్ మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థిని వార్డన్ తొ సహా పదేనిమిది (18) మంది పైన సూసైడ్ నోట్ వ్రాసి రూమ్ లోకి వెళ్లి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. అ సూసైడ్ నోట్ ప్రిన్సపాల్ చేతికి దొరకి మాయం చేసేడాని "రెను "స్నేహితులు గుస గుసలాడుకున్నారు. అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థిపై సమగ్ర విచారణ జరిపించాలని నిరసిస్తూ ఈరోజు ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, టిఎన్ఎస్ఎఫ్, పిడిఎస్ యు సంఘాలకు చెందిన నాయకులు అన్నమాచార్య విశ్వవిద్యాలయం గేటు వద్ద బయట నుంచి ధర్నా నిర్వహించారు.విద్యార్థి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రేను విద్యార్థి ఆత్మహత్య పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరలు ఆరోపించారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం చదువులకు నిలయం కాకుండా ఆత్మహత్యలకు నిలయంగా మారిందని విమర్శించారు.ఈ విద్యార్థి ఆత్మహత్య కాదు అనేక దపాలుగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ...పరంపరం కొనసాగుతూనే ఉందన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఏం జరుగుతుందో నిజ నిజాలు బయటపడాలంటే రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపి ఆ అన్నమాచార్య విశ్వవిద్యాలయం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలం లోనే ఇద్దరు విద్యార్థులు చనిపోవడం అంటే దీన్నిబట్టి అక్కడున్నటువంటి ఫీజులు వేధింపుల లేకుంటే మరీ ఇతర సమస్యలతో ఆత్మహత్య చేసుకుంటున్నారా... అనే రీతిలో విచారణ జరిపించాలని అన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి హాస్టల్ క్యాంపస్ కు ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారు. కళాశాల యాజమాన్యం రాజకీయ నాయకుల అండదండలతో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. యాజమాన్యం రేని అనే విద్యార్థి మధ్యాహ్నం వరకు కళాశాలలో హాజరైనట్టు ఒక అర్థగంటలోనే చెప్పుకోలేనంత బాధ వచ్చి ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం వచ్చింది. అనేది ఎవరికి అంతు చిక్కని పరిస్థితి. మరో పక్క సూసైడ్ నోట్ ఉందని చెప్పుతూ కేసు ను కాలేజీ యాజమాన్యం పక్కదారి పటిస్తుంది అన్నారు. అనేక అనుమానాలకు తావిస్తుంది. వీటన్నింటిని పైన రిటైర్డ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పైన చర్యలు చేపట్టాలన్నారు. ధర్నా చేస్తున్న సమయంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు మీడియాపై దురుసుగా ప్రవర్తించి లోపలికి వెళ్లేందుకు అనుమతించకపోవడం, మీడియాతో మాట్లాడడానికి నిరాకరించడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. చివరకు కళాశాల కార్యదర్శితో ఎల్లారెడ్డి ప్రిన్సిపాల్ ఎస్ఎంవి నారాయణలు లోపలికి అనుమతించి ఇందులో కళాశాల యాజమాన్యం తప్పు పాత్ర ఏమి లేదని విద్యార్థి సంఘ నాయకులకు జరిగిన విషయాన్ని వివరించారు. విషయం తెలుసుకున్న మన్నూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి సంఘ నాయకులకు కళాశాల యాజమానికి సబ్జెక్టు ధర్నా ను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చిన్న రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రిషి పిఎం యుపి స్కూల్ ఓబులవారిపల్లె ముందస్తు శ్రీరామనవమి

## కరస్పాండెంట్ యువరాజ ఆధ్వర్యంలో





ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం శ్రీ రిషి పి యం యు పి స్కూల్ కరస్పాండెంట్ యువరాజ ఆధ్వర్యంలో ముందుగా శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అలాగే పండుగ గురించి విద్యార్థులకు తెలియజేస్తూ శ్రీరామనవమి అనేది హిందూ మతం లో అత్యంత ప్రాచుర్యం పొందిన దేవతల్లో ఒకరైన శ్రీరాముని జన్మదినాన్ని జరుపుకునే పండుగ దీనిని విష్ణు యొక్క ఏడవ అవతారము అని కూడా పిలుస్తారు అతని నీతి సత్ప్రవర్తన మరియు సద్గుణం ద్వారా ఆదర్శవంతమైన రాజాగా ప్రజల మనసులో నిలిచాడని ఈ పండుగ హిందూ క్యాలెండర్ మొదటి నెల అయినా చైత్ర మార్చి ఏప్రిల్ యొక్క చంద్ర చక్రంలో ప్రకాశవంతమైన సగం శుక్లపక్షం తొమ్మిదవ రోజున వస్తుంది హెచ్ఎం దామోదర వల్లి మాట్లాడుతూ పాఠశాల యందు విద్యార్థులకు శ్రీరామనవమి ఏ విధముగా జరుపుకోవాలని శ్రీరాముని వేషధారణలో విద్యార్థి చూడడానికి ఎంతో చక్కగా ఉన్నట్టు ఈ రోజుల్లో పల్లెల్లో చేసుకొని పండుగలలో శ్రీరామనవమి ఎంతో గొప్ప పండుగని ఆమె తెలియజేయడం జరిగినది ఆ రోజు జరుపుకొని వడపప్పు బెల్లం పానకం చేసి విద్యార్థులకు ఇవ్వడం జరిగినది విద్యార్థులు ఎంతో ఆనందంగా ఉత్సాహముతో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా పాల్గొనడం జరిగినది విద్యార్థులతో సహా విద్యార్థుల తల్లిదండ్రులకు వారి కుటుంబాలకు ప్రత్యేక శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీ రిషి పియం యూపీ స్కూల్ ఓబులవారిపల్లి వారు ప్రత్యేకంగా తెలిపారు



## భా జ పా గడప గడప ప్రచారం

## ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:16 భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణంలో 83 84 86 93 బూతులలో గడప గడపకు ప్రచారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్ పాల్గొని వారు మాట్లాడుతూ ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ పథకాలను వివరిస్తూ నల్లగొండ జిల్లా బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, కార్యదర్శులు గీతారాణి, అప్పమ్అజయ్ ,యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పొలగోని గణేష్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చండీశ్వర్, శివ తదితర బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బ్రహ్మారెడ్డిని గెలిపించుకుని అభివృద్ధి చేసుకుంటాం

## వైసీపీ ని వీడి టీడీపీ లోకి చేరిన 30 కుటుంబాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,మాచర్ల.మాచర్ల పట్టణంలోని 28,29వ వార్డులో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన జూలకంటి బ్రహ్మారెడ్డి వెంట మేము సైతం నడుస్తామంటూ సుమారు 30 కుటుంబాలకు చెందిన వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని నాలుగు మార్లు తాము గెలిపించుకున్నప్పటికీ మా వార్డులో అభివృద్ధి చేసింది శూన్యమని పలువురు వాపోయారు . త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని గతంలో పలుమార్లు హామీ ఇచ్చినప్పటికీ సమస్య సమస్యగానే మిగిలిపోయిందని బ్రహ్మారెడ్డి ఎదుట పలువురు వాపోయారు. పటాన్ బద్రు మరియు ముస్లిం సంఘ నాయకులు సయ్యద్ జాన్ కుమారులతో పాటు పలువురు బ్రహ్మారెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా బ్రహ్మారెడ్డిని గెలిపించుకుంటాం, మా వార్డులను అభివృద్ధి చేసుకుంటామంటూ నినాదాలు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.



## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చేలా అందరూ కృషి చేయాలి.

## ఏలూరు వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ల నాని వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 16 ఏలూరు, ఏప్రిల్ 16 ఎ దేశం లో ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా నాయి బ్రాహ్మణులను ఆదుకొనే విధంగా వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేసిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఏర్పాటుకు అందరూ కృషి చెయ్యాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్. ఎల్. ఏ. ఆళ్ల నాని అన్నారు. మంగళవారం ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయం లో రాష్ట్ర నాయి బ్రాహ్మణుల సంఘం గౌరవ అధ్యక్షులు రంభ రాజా, జిల్లా అధ్యక్షులు చిట్టాబత్తుల శ్రీను, ప్రధాన కార్యదర్శి తాడివలస పవన్ కుమార్, కొండూరి రామచంద్రరావు, రంభ రమేష్ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణులు ఎమ్. ఎల్. ఏ. ఆళ్ల నాని కలసి తమ సంపూర్ణ మద్దతూ తెలియజేసారు. ఈసందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం ప్రచారం కొరకు ముద్రించిన రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి, సంక్షేమం కొరకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాల ప్రతుల్ని సంఘ సభ్యులు ఈ సందర్భంగా నాని ఆవిష్కరించారు.కోలా భాస్కరరావు, మీడియా కోఆర్డినేటర్, వై. ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ.

## వ్యాపార వర్గాలకు టిడిపి అండగా ఉంటుంది

## 17వ వార్డులో ప్రచారం సందర్భంగా జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. రాష్ట్రంలోని వ్యాపార వర్గాలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి అండగా ఉంటూనే ఉందని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మాచర్ల పట్టణంలోని రామాలయం నందు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు అనంతరం పట్టణంలోని 17 వ వార్డులోర ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బ్రహ్మారెడ్డి అన్నకి వార్డులోని మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టే పలు సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. వ్యాపారస్తులకు ఊతమిచ్చే విధంగా పలు కార్యక్రమాలు వెసులుబాటులో ఇచ్చిన విషయాన్ని వ్యాపార వర్గాల వారి దృష్టికి తీసుకువచ్చారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు తెలుగుదేశం ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ఇచ్చిన విషయాన్ని వివరించారు. టిడిపి హయాంలోనే రాష్ట్రంలోకి పలు పరిశ్రమలు వచ్చాయని పెట్టుబడిదారులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు గతంలో ఆసక్తి చూపే వారని, నేడు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు వెనుకాడుతున్న విషయాన్ని గుర్తెరిగి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని వ్యాపార వర్గాలని బ్రహ్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు , యెనుముల కేశవరెడ్డి , పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు , జనసేన పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు , బీజేపీ పార్టీ నాయకులు ఓర్సు క్రాంతి కుమార్, మాచర్ల వాసు , పిన్ని కృష్ణ , కంభంపాటి అనిల్ , చంటి , శ్రీను, యల్లమంద , సత్యం , నరసింహారావు , వెంకటేశ్వర్లు, లాల, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా.. వీరబల్లి మండలం లో వైసీపీకి భారీ షాక్

**ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సొసైటీ ప్రెసిడెంట్ "కల్లూరు రామ్మోహన్ రెడ్డి".. (బాబు)ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరిక**

**రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం... పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు.... సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న" వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు"**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని వంగిమల్ల గ్రామం చెందిన సీనియర్ నాయకులు వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామ్మోహన్ రెడ్డి అలియాస్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాలసుబ్రమణ్యం పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రాజుల సమక్షంలో పార్టీ కండువా వేసుకొని అభిమానులు నాయకులు కార్యకర్తలు విరివిగా పార్టీలో చేరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మరియు పార్టీ అధ్యక్షులను గ్రామంలో ఆహ్వానించి వారికి ఘనంగా సన్మానించి పార్టీలో చేరడం జరిగింది. గత పొన్నేళ్లుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మండల స్థాయిలో లీడర్గా ఉంటూ టిడిపిలో చేరడంపై పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు గత కొన్ని నీళు ్లగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసి పార్టీ కార్యక్రమంలో పాల్గొంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ మండలంలో గుర్తింపు పొందిన ఒక నాయకుడిగా ఉంటూ ప్రస్తుతం టిడిపిలోకి తీర్థపుచ్చుకోవడంతో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లు పలువురు చెప్పుకుంటున్నారు దీంతో పలు గ్రామపంచాయతీలోని నాయకులు కార్యకర్తలు కూడా నేడో రేపు టిడిపి లో తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు మరి కొంతమంది నుంచి అందిన సమాచారంటిడిపి పార్టీలో చేరిన వారిలో పద్మనాభరెడ్డి (మాజీ ఎంపీటీసీ) ఈశ్వరయ్య కే ప్రతాప్ రెడ్డి ఎస్ చాంద్ బాషా ఓ జయరామిరెడ్డి పి మహబూబ్ ఖాన్ పి ఏగేశ్వర్ రెడ్డి టీ తాజీర్ బి వెంకటరామయ్య ఏ శంకర్ రెడ్డి బి బసిరెడ్డి బి ఆదినారాయణ ఎస్ రఫీ నెంబర్ పి రామమోహన్ రమణ రామయ్య గోషణ సతీష్ పి గౌస్ పీ మెహబూబ్ ఖాన్ ఎస్ బి రామ్ సాబ్ పి అబ్దుల్ ఖాదర్ మహబూబ్ ఖాన్ పరమేశ్వర చందు శీను ఈశ్వరయ్య విశ్వనాథ కిషోర్ బొంగానీ రామచంద్ర. ఏ శివారెడ్డి నాగేశ్వర ఇందిరెడ్డి మర్రెడ్డి ఇందిరెడ్డి నరసింహరెడ్డి షేక్ అక్బర్, బొంగాని మల్లయ్య బ్లేడ్ బాబ్జి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి రెడ్డప్ప రెడ్డి, మండల కన్వీనర్ భానుగోపాల్ రాజు పెద్దవీడు నాయకులు సురేంద్రారెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుడివాడ పట్టణంలో కొనసాగుతున్న టిడిపి అభ్యర్థి వెనుగండ్ల రాము పర్యటన- 35వ వార్డులో విస్తృతంగా పర్యటన

**మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి భారీ ర్యాలీగా వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన రాము**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.16. హెచ్.పీ గ్యాస్ రోడ్ లో రాముకు ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజానికం. వార్డుకు చెందిన స్థానిక యువత 30 మంది రాము గారు సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలో జాయిన్ అవ్వడం జరిగింది.ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు, పూలమాలలతో స్వాగతం పలికిన ప్రజానీకం. రాము – కూటమి పార్టీల నేతలను తమ ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ వివిధ రూపాల్లో సత్కరిస్తూ, ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న వార్డు పెద్దలు, అభిమానులు.వెనిగండ్ల రాము పాయింట్స్కూటమి ప్రభుత్వంలో గుడివాడ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతాను.ప్రెస్ మీట్లో మాటలను, సభలు పెట్టి మాట్లాడుతూ ప్రజలను ఇబ్బందులు పెడితే ఏం ఉపయోగం.గత పర్యటనల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం జగన్ రెడ్డి,సిద్ధం సభ పేరుతో మరో సారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడు.గుడివాడలో విద్యావంతులు, కష్టపడే యువతకు 20 వేల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాం. రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో , కేంద్ర ప్రభుత్వ నిధులతో మందకోడిగా జరుగుతున్న త్రాగునీటి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేస్తాం.గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు నిర్మిస్తాం. ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిస్తే చంద్రబాబు, ఎంపీ వల్లభనేని బాలసౌరి సహకారంతో అభివృద్ధిలో గుడివాడ నియోజకవర్గం ముందు ఉండే విధంగా అభివృద్ధి చేస్తా.సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నాను.రాము పర్యటనలో సీనియర్ టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ,లింగం ప్రసాద్,పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు. 35వ వార్డు టిడిపి నాయకులు మెరుగుమాల మేరీసంతోషం,గుండెమెడ రాఘవేంద్రరావు,కొత్త మురళి, తనగల నాగేశ్వరరావు, కుందేటి ప్రసాద్,కోడూరి గోపాలకృష్ణ, గుడివాడ జోన్స్ దయానంద్,పినపాల మధు,నేరెళ్ల శేషు,పిచ్చేశ్వరరావు. గుడివాడటిడిపి నాయకులు ముళ్ళపూడి రమేష్ చౌదరి,నేరుసు చింతయ్య,రామదేని వేణుబాబు,నిమ్మగడ్డ సత్య సాయి, మిక్కిలినేని రమేష్,దారపురెడ్డి మనీ,కొడాలి రామరాజు,కాగిత నరేంద్ర,అందుగుల్ల యేసు పాదం, లింగం చిట్టిబాబు, ఆదిపండు ఆదినారాయణ,దేవాది నాగేశ్వరరావు,కంచర్ల సుధాకర్,గోకవరపు సునీల్, సింగరాల రాధాకృష్ణ,బాంబే శీను,వసంతవాడ దుర్గారావు,ఇబ్రహీం,నర్సిమిల్లి వెంకటరత్నం (బాబాయ్),సింగవరపు ప్రభాకర్, సురగని సూరిబాబు,శెట్టిపోగు సైదులు,మరీదు రాహుల్,మడక అరవింద్,యార్లగడ్డ సుధారాణి, ఆసిలేటి నిర్మల,మరీదు కరుణ రోహిణి, షణ్ముఖ, నెరసు బోసు,వికృతి పోతురాజు,గండికోట గోపికృష్ణ,డొక్కు మాల శ్రీకాంత్ ,కదం శ్రీనివాసరావు, శొంఠి రామకృష్ణ ,మిక్కిలినేని రమేష్,పొట్లూరి కృష్ణారావు,వర్రీ నాగరాజు, బలసాని భవాని,సొంటి అయ్యప్ప,నాగరాజు,గూడూరు సురేంద్ర, సాగర్, అద్దంకి కమలాకర్,అద్దంకి మాణిక్యాలరావు.జనసేన పార్టీ నాయకులు కొదమల గంగాధర్,ఇమ్మిడిశెట్టి భాను,నల్లి భవాని,మడాల సౌమ్య,తోట ఏసుబాబు, బిజెపి నాయకులు ఎర్రపోతు అర్జున్,పిల్లి మురళీకృష్ణ ,కొత్త కిరణ్ ,జగన్నాథ్ ,వీరభద్రరావు,కొత్త వంశీ,గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లమారు రామసుబ్బారెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా అద్భుత అన్నదానం



పెనగలూరు/ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 16 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం కోమంత రాజు పల్లె వాస్తవ్యులు కీర్తిశేషులు నల్లమారు రామసుబ్బారెడ్డి వారి వర్ధంతి సందర్భంగా వారి సతీమణి నల్లమారు సరస్వతి , వారి కుమారులు నల్లమారు దిలీప్ కుమార్ రెడ్డి నల్లమారు శివకుమార్ రెడ్డి మరియు వారి కుమార్తె వనజా రెడ్డి 16/04/2024 ఐదో వర్ధంతి సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు అద్భుత అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా నల్లమారు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు అలాగే నల్లమారు వారి కుటుంబ సభ్యులకు జీవిత కాలమంతయు ముక్కోటి దేవతల ఆశీస్సులు ఉండాలని నల్లమారు వారి కుటుంబ సభ్యులు ఆయుర్వేరా ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా పేరుపేరునా తెలిపారు ఇలాగే ఎవరైనా పుట్టినరోజులు పెళ్లి రోజులు మరి ఏవైనా శుభకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి ఆశ్రమమును స్వయంగా సందర్శించి వారం రోజులు ముందుగా నమోదు చేసుకుని తెలియజేస్తున్నారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 97031057 5 5944088335473861018539014184279

# బిజెపి అధికారంలో ఉన్న పది సంవత్సరాలు చేసిన అభివృద్ధి చెప్పుకోలేక కాంగ్రెస్ పై దుష్ప్రచారం

**- పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):ఆధ్వర్యంలో బిజెపి మేనిఫెస్టో గురించి బిజెపి కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారం గూర్చి పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ బీజేపీ మేనిఫెస్టో ఎలా ఉందంటే బాగా అప్పులు చేసినవారు అప్పులు ఇచ్చేవారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక ఒక చెల్లని చెక్కు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు ఉన్నది ఈ బిజెపి మేనిఫెస్టో, సాధ్యం కాని విధముగా ఇంటింటికి పైప్లైన్ ద్వారా గ్యాస్ ఇవ్వడం మన దేశంలో సాధ్యమా??.. ఎందుకంటే ఎప్పుడు ఏ కాంట్రాక్టర్ వచ్చి ఎక్కడ తవ్వుతాడో తెలవదు రెండవది 20లక్షల ముద్రలోన్ సాధ్యమా?ఇంతవరకు ముద్ర లోన్లు ఏ షూరిటీ లేకుండా ఎంతమందికి ఇచ్చారో లెక్క చెప్పాలి.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటున్నారు మీరు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు ఎందుకు ప్రయత్నించలేదు? మళ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇదో ఒక కొత్త డ్రామా ఎందుకు? 70 సంవత్సరాలు దాటిన వారికి ఐదు లక్షల రూపాయలు బీమా అంటున్నారు మన దేశ సగటు మానవుల ఆయుష్షు 70 దాటుటలేదు.. ఎవరికి ఇస్తారు?? దేనికొరకు తీసుకొచ్చినట్టు వాళ్ళు ఉండేది లేదు మనం ఇచ్చేది లేదు అన్నట్లున్నది.. మీ మేనిఫెస్టోవందేమాతరం ట్రైన్ ఒక గేదెకు గుద్దుతే ఇంజన్ మొత్తం తుక్కుతుక్కు అయింది మళ్ళీ దాన్ని ఏమో మల్ల కొత్తగా తీసుకొచ్చుడుఎంది..? యూనిఫామ్ కోడ్ 10 సంవత్సరాలలో చేయంది ఇప్పుడు మళ్ళీ గెలిపిస్తే చేస్తారా.. ఇక కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేస్తున్నారు బండి సంజయ్. మీరు గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్నారు నువ్వు ఐదు సంవత్సరాల నుంచి ఎంపీగా ఉన్నావు కరీంనగర్లో ఏమి అభివృద్ధి చేశారు.. చెప్పుకోవడానికి ఏంలేక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తలేదని చూపిస్తూ ఓట్లు దండుకోవడానికి చూస్తున్న ఒక చేతగాని నాయకుడివి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు మాత్రమే అవుతుంది మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏంచేశారో చెప్పుకొని ఓట్లు అడుకోండి బండి సంజయ్ అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా మేము కాంగ్రెస్ తరపున అభ్యర్తిస్తున్నం చొప్పదండి మండల పట్టణ ప్రజలందరు మా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు వచ్చిన వారికి మీ అమూల్యమైన ఓటు వేసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి రాహుల్ గాంధీ మద్దతుగా ప్రధాని అవ్వడానికి మీ వంతు ఆశీర్వాదం ఇవ్వండి అని కోరారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప మండల ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్ పట్టణ ఉపాధ్యక్షుడు నిట్టు వేణు సీనియర్ నాయకులు రాములు నిజాన పురం చందు కనుమల్ల రాజశేఖర్ హెూలీ ఖాన్ బొడిగె తిరుపతి కళ్యాణపు శ్రీనివాస్ కల్లపల్లి కనకయ్య నూనె చందు చిల్లశంకర్ కైలాసం తోడేటి విద్యాసాగర్ నూనె శేఖర్ పాల్గొన్నారు






# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి.. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్16.రాబోయే వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని నల్గొండ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి అన్నారు. మంగళవారం నల్గొండ కలెక్టరేట్ నుండి వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లడుతూ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని, రూట్ మ్యాపులు తయారు చేయాలని, ఈవీఎంలు స్ట్రాంగ్ రూములను పర్యవేక్షించాలని, ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలకు మాస్టర్ ట్రైనర్ లతో చేపట్టే శిక్షణా కార్యక్రమాలను, అవసరమైన ఎన్నికల ఖర్చు నివేదికలను తయారు చేసి పంపవలసిందిగా తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డేఒలు అలివేలు,నరసింహారావు, మహబూబాబాద్, మరిపెడ తహసిల్దార్లు భగవాన్ రెడ్డి,సైదులు ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ కుమార్, కలెక్టరేట్ ఎ.ఓ వెంకటరమణ పాల్గొన్నారు.



# పిల్లలను అమ్ముట కొనుట నేరము

**అమ్మకానికి పెట్టిన పపాను కాపాడి నిందితులను అరెస్ట్ చేసిన మునగాల పోలీసులు**

**జిల్లా పోలీస్ కార్యాలయం నందు కేసు వివరాలను మీడియా కు వెల్లడించిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే %xగూ .**

**-పిల్లల అమ్మకానికి పాల్పడం నేరం.**

**-ఇది ప్రోత్సహించిన, ప్రలోభపెట్టిన అలాంటి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవు.**

**-రాహుల్ హెగ్డే ఐ పి ఎస్. ఎస్పి సూర్యాపేట జిల్లా.**

జనసముద్రం న్యూస్ మునగాల ఏప్రిల్ 16 మునగాల పోలిసు స్టేషన్ పరిధి మొద్దులచెరువు స్టేజి వద్ద గొడవ జరుగుతున్నదని స్థానికులు ఇచ్చిన సమాచారం పై మునగాల స్టేషన్ సిబ్బంది అక్కడకు వెళ్లి వారిని విచారించగా పొలిసు వారిని చూసి నిందితులు పారిపోవడానికి ప్రయత్నం చేయగా వారిని పట్టుబడి చేయడం జరిగినది. కేసు వివరాలు: కేసును విచారించగా నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నాయకుని తండా గ్రామానికి చెందిన మేరావాత్ పూల్ సింగ్ అనే 60 సం.ల వ్యక్తి తన కూతురు రాజేశ్వరి కి మొదటి సంతానము ఆడపిల్ల పుట్టగా మల్లి రెండవ సంతనగా 20 రోజుల క్రితం కూతురు జన్మి చినది. రాజేశ్వరి కి ఇద్దరు కూడా ఆడపిల్లలు సంతానం కలగటంతో ఆమెకు ఆర్దికముగా భారం అవుతుందని పుట్టిన పాప ను ఎవరికైనా పిల్లలు లేని వారికి అమ్మి డబ్బులు సంపాదిస్తే నా కూతురు బాగు పడుతుందని, తన కూతురు రాజేశ్వరికి ఈ విషయం చెపితే తాను ఒప్పుకోదని తండ్రి A–1 మేరావత్ పుల్ సింగ్ అనుకున్నాడు. తన మేన కోడలు A–2) మేరావత్ దుర్గ కు గతంలో హాస్పిటల్ లో స్వీపర్ గా పనిచేసినప్పుడు పరిచయం అయిన %ూా%–3) షేక్ సైదమ్మ ఏ సాయిబీ ద్వారా పరిచయ అయిన A–4) ముడావత్ రాజా నాయక్ తో పిల్లల్ని దత్తత చేసుకొనే వారి గురించి అడుగగా అతను నాకు తెలిసిన వారు ఉన్నారని అందుకు గాను పాపను అమ్మగా వచ్చిన డబ్బులలో కొంత డబ్బు తీసుకొనే విధంగా A–1 & A–2 లతో A–4 ముడావత్ రాజా నాయక్ తనకు పరిచయం ఉన్న A–5) శివనేని నాగమణి ఇద్దరు కలిసి ఒప్పందం చేసుకున్నారు. నేరస్తులు %ూా–4 ఉ ూా%–5 ఇద్దరు కలిసి విజయవాడకు చెందిన గరికముక్కు విజయ లక్ష్మి మరియు %ూా%–7 వాడపల్లి అశోక్ కుమార్ లు మధ్యవర్తులుగా రూ.3,00,000/– కు అమ్మేట్లు ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందం లో బాగంగా పాపను ఒక సారి చూసిన తర్వాత మాట్లాడుకుందాం అని అని చెప్పి మునగాల మండలం మొద్దులచెరువు స్టేజ్ వద్దకు పాపను తీసుకొని రమ్మనగా, లు కలిసి A-1 & A-2 లు పాప తల్లి రాజేశ్వరికి మాయమాటలు చెప్పి తీసుకొని తేదీ 15.04.2024 అందజ సాయంత్రం 06.00 గంటలకు మొద్దులచెరువు స్టేజ్ దగ్గర లో గల ఖాళీ స్థలం లోకి వచ్చారు. ఆ సమయములో A-1 తన కూతురు రాజేశ్వరి చేతుల నుండి పాపను బలవంతం గా లాక్కొని A-6 & A-7 లకు ఇవ్వటంతోరాజేశ్వరి గట్టిగా ప్రశ్నించగా మీ పాపను మీ నాన్న మాకు రూ.3,00,000/– కు అమ్మినాడని చెప్పటం తో ఆమె ఏడుస్తూ తన పాపను తన దగ్గరకు తీసుకొనే ప్రయత్నం చేయగా వాళ్ళు ఇవ్వక పోవటంతో గట్టిగా కేకలు వేయగా చుట్టూ ప్రక్కల వాళ్ళు చూసి అక్కడికి వెళ్ళి విషయం తెలుసుకొని పోలీస్ వారికి తెలపగా వెంటనే పోలీస్ వారు అక్కడకు వెళ్ళటం తో వారిని చూసి నేరస్తులు పారిపోతుండగా వారిని పోలీస్ వారు పట్టుబడి చేసినారు. వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ప్రశ్నించగా వారు తమ నేరమును అంగీకరింకరించడంతో దీనిపై మునగాల నందు సెక్షన్ 370 (4) IPC, సెక్షన్ 81 ఆఫ్ JJ యాక్ట్ ప్రకారం నేరము సంఖ్య 81/2024 కేసు నమోదు చేసి 7 లను అరెస్ట్ చేసి నిందితులను కోర్టు నందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.పరారీలో ఉన్నారు. పిల్లలను అమ్మడం నేరము, ఈ రకమైన నేరానికి పాల్పడిన, ఇది ప్రోత్సహించిన, ప్రలోభపెట్టిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. ఆడపిల్లల అభ్యున్నతికి వారి చదువులకు ప్రతిఒక్కరు కృషి చేయాలి అని ఎస్పి కోరినారు.